

# పదేళ్లు ఏం చేశారు

- తెలుగుతల్లి విగ్రహం పెట్టడానికి కేసీఆర్‌కు తీరిక లేదా?
- మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పై మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి–** ఇది రాజకీయ వేదిక కాదు..ఇక్కడ రాజకీయాలు ప్రస్తావించడం నాకు ఇష్టం లేదు. కానీ కొంతమంది చిల్లరమల్లరగా మాట్లాడేవారికి ఈ వేదికగా నేను కొన్ని విషయాలు గుర్తు చేయదలచుకున్నా..అడ్డగోలుగా వేలకోట్లు కూడబెట్టుకున్న వాళ్లకు త్యాగం అంటే ఏమిటో గుర్తు చేయదలచుకున్నా దేశ స్వాతంత్ర్యం కోసం జైల్లో మగ్గిన చరిత్ర పండిట్ జవహర్ లాల్ నెహ్రూది దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం కోల్పోయిన కుటుంబం నెహ్రూ కుటుంబం.. 563 సంస్థానాలను దేశంలో విలీనం చేయించి దేశ సమగ్రతను కాపాడిన ఘనత నెహ్రూది. మతకల్లోలాలతో దేశంలో రక్తం ఏరులై పారుతుంటే దార్శకనికతను ప్రదర్శించి శాంతిని నెలకొల్పింది నెహ్రూ కాదా?. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని దేశ భవిష్యత్ కు పునాదులు వేసిన ఘనత నెహ్రూది నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ మనకు అందించిన సంపద. కొంతమంది సన్నాసులు వారసత్వ రాజకీయల గురించి మాట్లాడుతున్నారు.. నెహ్రూ బ్రతికి ఉండగా ఇందిరా గాంధీ ఏ పదవి తీసుకోలేదు ఇప్పటికీ ఇందిరమ్మను పేదలు దేవతలా పూజిస్తున్నారు. బ్యాంకుల జాతీయకరణ చేసి పేదల అభివృద్ధికి కృషి చేశారు. రాజభరణాలు రద్దు చేసి ఘనత ఇందిరాగాంధీ గారిది. దళిత,గిరిజన, బలహీన వర్గాల ఆత్మగౌరవం పెరిగేలా భూములు పంచి పెట్టిన ఘనత ఇందిరమ్మది పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలకు సొంతింటి కలను నిజాం చేసింది ఇందిరమ్మ కాదా? లంబాడాలను ఎస్టీలలో చేర్చింది ఇందిరమ్మ కాదా? దేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? దేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకు కృషి చేసిన త్యాగశీలి ఇందిరమ్మ.. దేశానికి నాయకత్వ సమస్య వచ్చినపుడు దేశ ప్రజల కోసం ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారు. దేశ భవిత యువత చేతుల్లో ఉండాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ కాదా? రాజ్యాంగాన్ని సవరించి గ్రామ పంచాయతీలకు నిధులు చేరేలా సంస్కరణలు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీది కాదా? స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ కాదా? ఆడబిడ్డలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించింది రాజీవ్ కాదా..? ఐదేళ్లపాటు మహిళలకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వని సన్నాసులకు మాహిళల ఆత్మ గౌరవం గురించి ఎలా తెలుస్తుంది.? దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్ పరిచయం చేసి ఉండకపోతే... కేటీఆర్ గుంటూరులో ఇడ్లీ,వడ అమ్ముకునే వాడు.. లేకపోతే సిద్దిపేటలో చాయ్ అమ్ముకునే వాడు.. రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను పరిచయం చేయడం వల్లే కేటీఆర్ ఈ స్థాయికి చేరారు. వాళ్లకు అధికారం పోయినా మదం దిగలేదు.. రాజీవ్ గాంధీ మరణించినా సోనియమ్మ ఏ పదవీ తీసుకోలేదు. 2004 నుంచి 2014 వరకు సోనియా, రాహుల్ ఏ పదవీ తీసుకోలేదు. ప్రాణ త్యాగం అంటే ఇందిరా, రాజీవ్ లది. పదవీ త్యాగం అంటే సోనియా, రాహుల్ గాంధీలది. తెలంగాణ బిడ్డ పీవీని దేశ ప్రధానిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దుర్మార్గుల్లా పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని, పదవులు పంచుకున్న వాళ్లా కుటుంబ పాలన గురించి మాట్లాడేది.. గడీలలో గడ్డి మొలవాల్సిందేనని ఆనాడు చాకలి ఐలమ్మ చెప్పింది. ఐలమ్మ స్పూర్తితో రాజీవ్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా.. మీ ఫామ్ హౌస్ లలో జిల్లేళ్ళు మొలవాల్సిందే..అప్పటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు..వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్, ప్రగతి భవన్ కట్టు కున్న మీకు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మేం రాజీవ్ విగ్రహం పెడతామనాగానే వీళ్లకు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తొచ్చిందట.. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ పెట్టడం సముచితం కాదా అని తెలంగాణ ప్రజలను అడుగుతున్నా. రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తామని కొందరు సన్నాసులు మాట్లాడుతున్నారు.. ఎవడ్రా తొలగించేది... ఎవడొస్తాడో చూస్తా.. పదేళ్లు మీకు సోయి లేదు కాబట్టే... మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం తెలంగాణ పరిపాలనకు గుండెకాయ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి చూపిస్తాం.. డిసెంబర్ 9లోగా తెలంగాణ తల్లి విగ్రహం అక్కడ ఉంటుందని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నాం.. ఆశ్రయం ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే చివరి చూపుకు కూడా వెళ్లని దుర్మార్గుడు కేసీఆర్.. కానీ మేం %××ను% కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టాం తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించాం.. కేసీఆర్ అధికారం పోయిందన్న అక్కసుతో ఉంది. అందుకే కొంతమంది చిల్లరగాళ్లను మనపైకి ఉసిగొల్పుతున్నారు. కాలకేయ ముఠా మిడతల దండుగా మారి తెలంగాణను మింగేసేందుకు మళ్లీ ఊళ్లమీదకు రాబోతోంది. తెలంగాణ ప్రజలారా అప్రమత్తం కండి... ఈ మిడతల దండును తెలంగాణ పొలిమేరలకు తరమాలి..

నవభూమి
హైదరాబాద్
17 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:10
www.epaper.navabhoomi.in

నేడు తెలంగాణ తల్లి విగ్రహానికి

# పాలాభిషేకం

- తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ రేపు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు
- తెలంగాణ ప్రజల్ని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:( నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ ముందు తెలంగాణ అస్తిత్వం, నాగరికత, వనరులకు ప్రతీకగా నిలిచిన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును కాదనీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయటం తెలంగాణ తల్లిని, యావత్ తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానపరచడమే. ఈ సందర్భంగా రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ ప్రజలను అవమానపరిచేలా ప్రభుత్వం సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రేపు 17,న మంగళవారంరాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కెపి.వివేకానంద్ సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని ఆయా ప్రాంతాలలో గల తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలనీ కోరారు.



# నేడు నిమజ్జనం

# పటాన్చెరు ముదిరాజ్ బస్తి పోచమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు




**ఖైరతాబాద్ సెప్టెంబర్ 16 (నవభూమి ప్రతినిధి)** మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు పటాన్చెరు ముదిరాజ్ బస్తి పోచమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు ఈరోజు పటాన్చేరు పట్టణ అధ్యక్షుడు నాగసాని నరేష్ కుమార్ ముదిరాజ్ ఇంటికి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు వారి తండ్రి సీనియర్ నాయకులు శ్రీనాగసాని తులసిదాస్నుమర్యాదపూర్వకంగా కలిసి బాగోగులు తెలుసుకున్నారు, ఇంటికి విచ్చేసి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా పలకరించడం మాకెంతో ఆనందంగా ఉంది– పట్టణ అధ్యక్షుడు నరేష్ కుమార్ అన్నారు.. వారికి పట్టణ సమస్యలపై ఒక వినతి పత్రాన్ని అందించి,సమస్యలుపరిష్కరించగలరని కోరడం జరిగింది. ఒక సామాన్య కార్యకర్త ఇంటికి విచ్చేసి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించిన రఘునందన్ రావు కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# బీసీలకు కులగణ తక్షణమే చేపట్టాలి: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి–** బీసీలకు కులగణ తక్షణమే చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజు ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు కూల గణన చేపట్టాలని 9 నెలలుగా అడుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు బీసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడితే ఏ విధంగా ఉంటుందో ఆ చందనంగా ప్రభుత్వం తయారయిందని ఆయన విమర్శించారు బీసీలకు కుల గణనకు ఎందుకు వెనకడుగు వేస్తుందని ఆయన ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం కులగణనపై జీవో జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తో పాటు గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు







# వినాయకుడి లడ్డును వేలం పాడి
## 1,78, 116 రూపాయలకు దక్కించుకున్న కొలను రిత్విక్ రెడ్డి

■ విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్, 16( నవభూమి ప్రతినిధి)** ,నిజాంపేట్ పరిధీలోని కొలన్ తులసీ రెడ్డి కాలనీలో కెటిఆర్ కాలనీ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ సంయుక్తం గా నెలకొల్పిన గణనాధుడిని నిజాంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తొమ్మిది రోజులు విశేషపూజలు అందుకున్న స్వామివారి చేతిలోని లడ్డూ ను వేలం పాటలో కొలన్ తులసీ రెడ్డి కాలనీ వ్యవస్థాపుకులు కొలన్ శ్రీనివాసరెడ్డి పేరు మీద పాట పాడి 1,78,116/- రూపాయల కు స్వామివారి లడ్డు ను దక్కించుకున్నారు కె ఎస్ ఆర్ టీం ఈ సందర్భంగా కమిటీ వారు శ్రీనివాసరెడ్డిని వారి చిన్న కుమారుడు కొలన్ రిత్విక్ రెడ్డి ని ఘనంగా సన్మానించి భాణాసంచాల మధ్య తీన్మార్ చప్పుల్లమధ్య లడ్డూ ప్రసాదాన్ని అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో 11 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య ,నాని, కొలన్ తులసీ రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ కోయన రామకృష్ణ, కార్పొరేటర్ రవికిరణ్,చుండూరి అనంతయ్య, వేమూరి నాగరాజు,మాదాల సందీప్,కోదూరివెంకట్,చైతన్య, రాఘవ, అల్లూరిరాజు,శేషగిరి ఇతర కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# శ్రీ శివగణేశుడి రూపంతో విగ్రహం, భూకైలాష్ పర్వతం

■ నక్షత్రల మండపం బహు అద్భుతం అనిపిస్తున్న బొజ్జ గణపయ్య మండపం

■ ప్రత్యేక పూజలలో పాల్గొన్న నాయకులూ గూడెం మధుసూదన్ రెడ్డి




**ఖైరతాబాద్ సెప్టెంబర్ 16 (నవభూమి ప్రతినిధి)**శ్రీ శివగణేశుడి రూపంతో విగ్రహం, భూకైలాష్ పర్వతం.. నక్షత్రల మండపం.. బహు అద్భుతం అనిపిస్తున్న బొజ్జ గణపయ్య మండపంప్రత్యేక పూజలలో పాల్గొన్న నాయకులూ గూడెం మధుసూదన్ రెడ్డి పటాన్ చేరు లో టీంరుద్ర ఘనంగా 10. సంవత్సరాలు పూర్తి చేసుకోవడం తో ఘనంగా పూజలు జరుపుకుంటున్నారు శ్రీగణేష్మహరాజ్.. బొజ్జగణపయ్య భారత దేశంలో ఎలా కొలిచిన వరాలు సిద్ధి బుద్ధి ప్రసాదించే దేవాది దేవుడు, గణపతి అంటె గణములకు అధిపతి, గణములకు ఈశుడు గణేశుడు, గణములు అంటె ప్రమథ గణములు,దేవతా గణములు, రాక్షసగణములు, సిద్ధ, సాధ్య,యక్ష , రాక్షస, దేవ, దానవ, మానవ, కిన్నెర, కింపురుష , మొదలగు సమస్త గణములకు అధిపతిమనగణపతి' సమస్తవిఘ్నములకు అధిపతి. అందుకే ఆయనను' విఘ్నేశ్వరుడు 'అని కూడా అంటారు.శ్రీ గణనాథుని నవరాత్రి ఉత్సవాలు శ్రీమతి %ు% శ్రీ సాయి చందు ముదిరాజ్లి ఆధ్వర్యంలో చటీం రుద్రా యూత్ అసోసియేషన్ వారు 10. సం. పూర్తీ చేసుకున్న శుభా సందర్బంగా నిర్వహకులు ఈసారి సొంతంగా మరియు అందరికి ద్రుష్టి ఆకర్షించే విధముగా భూకైలాస్ ఇంకా నక్షత్రమండలం లో శివున్నికుమారుడు బొజ్జగణపయ్య ఇద్దరు కలిసే ప్రతిరూపంతో మండపం అలంకరణ దృష్టిలో ఉంచుకొని ఇద్దరి దెవ్వుల మందిరాలను ఆకాశంలో ఎలా ఉంటాయో అల సాయి చందు నిర్మించారు తక్కువ ఖర్చుతో ఇతరులకు బినంగా.గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి యువకులు ఒకేతాటిపై ఒకేమాటపై ఉండి, ఇంత చక్కటి మండపం నిర్మించడం కనులకు చెదరని ఒక్క గొప్ప దివ్య మండపం ఇలా తయారు చేసారు వీలు.రుద్రా టీంకు నా శుభాభినందనలు. సాయి చందు ముధిరాజ్, చటీమ్ రుద్ర యూత్ అసోసియేషన్, పటాన్చెరు అధ్యక్షులు.. మరియు 30 మంది గణేశుని భక్తులు ఫ్రెండ్స్ ఇందులో అందరూ ఉన్నారు వారు వీలు కాదు మనం అందరమూ ఒకటే అన్నారు సాయిస్వతంత్ర కాలంలో ఎలా ఉండాలో వీరిని చూసి నేర్చుకోవాలి 10.సం బంధం జై భోలో గణేష్ మహారాజ్ కి జై అనే బంధం అదే నినాదం.ఈ శుభా నవరాత్రి ఉత్సవాలలో పాలుగొన్న వారు, కోర్వి. సాయి చందు ముధిరాజ్, బి. ముఖేష్ ముధిరాజ్, ఎన్.ధర్మ, ఎం.శ్రీశాంత్, ప్రవీణ్ కుమావత్, కె.రిషి, బన్నీ, భాను, సంజయ్, కిరణ్ కుమార్, ప్రణవ్, సాయి తేజ, నాని, పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు –చిట్ల కుందన్ ముధిరాజ్, చిట్ల కార్తీక్ ముధిరాజ్.. కిషోర్ కుమార్, చాంద్ పాషా, అఫ్రోజ్, బ్రమం, పెంటయ్యా, శేషు కుమార్, శ్రీనివాస్, అంజి, సంగమేష్, నితిన్, నిత్విన్, చైతన్య, మాణిక్యం, సాయి కిరణ్, వికాస్, సన్నీ, సాయి కుమార్, సతీష్..



## శేరిలింగం పల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్‌గా ఎన్నికైన అరికెపూడి గాంధీకి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 16(నవభూమి ప్రతినిధి)** శేర్ లింగంపల్లి ఎమ్మెల్యేగాంధీ పిఎసి చైర్మన్ గా నియమితులైన అరెకపూడి గాంధీ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, ఫణి, ప్రసాద్, మౌలేశ్వరావు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సమావేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రతో పాటు అసెంబ్లీ మాజీ స్పీకర్, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,బాల్క సుమన్,గాదరి కిశోర్, పార్టీ నాయకుడు రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిమమజ్జనం ఏర్పాట్లు, పర్యవేక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి-** హాజరైన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 733 సీసీ కెమెరాలతో నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు సీఎం కు వివరించిన సీపీ. ట్యాంక్ బండ్ తో పాటు ప్రధాన మండపాలు, చెరువుల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించిన సీఎం. పర్యవేక్షణతో పాటు ప్రతీ గంటకు ఒకసారి సిబ్బందికి కమాండ్ కంట్రోల్ నుంచి సూచనలు ఇచ్చి అలెర్ట్ చేయాలని సూచించిన సీఎం. సమస్యాత్మక ప్రాంతాలపై ఎక్కువ దృష్టి పెట్టాలన్న సీఎం. బ్లైండ్ స్పాట్స్, హాట్ స్పాట్స్ లకు సంబంధించి రికార్డు మెయింటెన్ చేయాలని ఆదేశించిన సీఎం. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం.

## కాల్వలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 16 :** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్టు లో ఇద్దరు చిన్నారులు ప్రమాదవశాత్తు పడి మరణించిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడిపల్లి శ్రీనివాసరావు కుమారుడు జితేంద్ర కుమార్ (10),పామర్తి కిషోర్ కుమారుడు శశాంక్(10) మూడో తరగతి చదువుతున్నారు.

# కర్ణంగూడలో రూ. 1.01 లక్షలు పలికిన గణేష్ లడ్డు

- లడ్డూను కైవసం చేసుకున్న యంపల్ల వినయ్ రెడ్డి
- వరుసగా ఐదేళ్ల నుండి లడ్డూ కైవసం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (నవభూమి ప్రతినిధి):** నవరాత్రుల పూజలందుకున్న గణనాథుని లడ్డు వేలం పాటలో భారీ ధర పలుకుతోంది. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కర్ణంగూడ గ్రామంలో శ్రీ ఆంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు నవరాత్రుల పూజలు అందుకుని నిమజ్జన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూ వేలం పాటలో వరుసగా ఐదవ సారి గ్రామానికి చెందిన యంపల్ల శ్రీరామ్ రెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది రూ. 1.22 లక్షలకు లడ్డూ కైవసం చేసుకోగా ఈ యేడు రూ. 1.01 లక్షలకు లడ్డూను వేలం పాటలో చేజిక్కించుకున్నారు. గత ఐదేళ్లుగా ఇక్కడి లడ్డూను వారి కుటుంబం స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆంజనేయ భజన మండలి చైర్మన్ యంపళ్ళ మైపాల్ రెడ్డి, నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, యంపల్ల పరశురాం రెడ్డి, పండల లక్ష్మయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పండల దేవేందర్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వంగేటి తిరుమలరెడ్డి, యంపల్ల రవీందర్ రెడ్డి, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్

# బోర్డు రూ 480 కోట్ల నిధుల సమీకరణను ఆమోదించింది

**హైదరాబాద్, 16 సెప్టెంబర్ (నవభూమి):** ఈవి ల వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ ప్లేయర్ మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్, కన్వర్టిబుల్ ఈక్విటీ వారెంట్లు మరియు/లేదా ప్రిఫరెన్షియల్ బేసిస్‌లో ఈక్విటీ షేర్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు తమ బోర్డు ఆమోదం తెలిపిందని ప్రకటించింది. సభ్యుల ఆమోదం మరియు వర్తించే ఇతర చట్టబద్ధమైన / నియంత్రణ ఆమోదాలతో సహా అవసరమైన ఆమోదాలు. కంపెనీ రూ. ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 118.06 కోట్లు గరిష్టంగా రూ. కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 362.25 కోట్లు. ప్రతిపాదిత కేటాయింపులు ఎఫ్పిఐ లు ఫోర్బ్స్ ఈ ఎం ఎఫ్, ఏజీ డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్. ఇతర కేటగిరీ పెట్టుబడిదారులలో ఉన్నాయి. మెర్క్యురీ ఈవి టెక్ లిమిటెడ్ మొత్తం ఈవి ఎకో సిస్టమ్‌లో ఉనికిని కలిగి ఉన్న ప్రముఖ ఈవి కంపెనీ. ఇది అత్యాధునిక 20 ఎకరాల ఈవి సాంకేతికత మరియు తయారీ సౌకర్యాన్ని కలిగి ఉంది. కంపెనీ బ్రాండ్ "థండర్ బోల్ట్" క్రింద విస్తృత శ్రేణి ఉత్పత్తులను కలిగి ఉంది. కంపెనీ తన థండర్‌బోల్ట్ బ్రాండ్‌లో తాజాగా చేర్చినది 4-వీలర్ 'థండర్‌బోల్ట్ ముసాక్'. వినూత్నమైన మరియు అధునాతనమైన మేక్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్‌తో బాధ్యతాయుతమైన మరియు హరిత రవాణా ప్రయాణాన్ని కొనసాగించడం కంపెనీ లక్ష్యం. మార్కెట్‌ను స్వచ్ఛమైన ఇంధన ప్రత్యామ్నాయం వైపు నెట్టేందుకు దేశవ్యాప్తంగా అన్ని కలుపుకొని సేవలను మరియు ఛార్జింగ్ స్టేషన్‌లను అందించాలని ఇది ఆకాంక్షిస్తోంది. దాని అత్యంత అధునాతన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రంతో, కంపెనీ కొత్త, వినూత్న, సరసమైన మరియు శక్తి-సమర్థవంతమైన ఎలక్ట్రిక్ వాహనాలు మరియు దాని భాగాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తయారీదారులు మరియు వినియోగదారుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు మరియు రాయితీల సహాయంతో ఎలక్ట్రిక్ వాహనాల విభాగం వేగంగా అభివృద్ధి చెందడానికి సిద్ధంగా ఉంది.

## విశాల్ ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్. ఎఫ్పిఐ నార్త్ స్టార్ ఆపర్చునిటీస్

# ఫండ్‌కు కన్వర్టిబుల్ వారెంట్ కేటాయించింది

**హైదరాబాద్, 16 సెప్టెంబర్(నవభూమి):** టాప్ క్వాలిటీ స్ట్రెచ్ డెనిమ్ ఫ్యాబ్రిక్ యొక్క ప్రీమియర్ సప్లయర్ అయిన విశాల్ ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్, తమ బోర్డు రూ. ఫ్లోర్ ప్రైస్‌లో కంపల్సరీగా కన్వర్టబుల్ వారెంట్లను కేటాయించినట్లు ప్రకటించింది. నాన్-ప్రమోటర్ కేటగిరీకి చెందిన వ్యక్తులకు వారెంట్‌కి 30.60, మొత్తం రూ. 153 కోట్లు ఎఫ్పిఐల నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్ విసిసి బుల్ వాల్యూ ఇన్‌కార్పొరేటెడ్ విసిసి సబ్-ఫండ్, ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ పీసీసీ- యు బిలియా క్యాపిటల్ పార్ట్‌నర్స్ ఫండ్ మరియు ఇతర పబ్లిక్ కేటగిరీ వ్యక్తులు ఎలిసియన్ వెల్త్ ఫండ్ (గతంలో సిల్వర్ స్టాలియన్ లిమిటెడ్) %డ% వికాస ఇండియా ఈఐఎఫ్ ఐ ఫండ్. ఇటీవల, బోర్డు మొత్తం రూ. వరకు క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ (క్యూఐపి)ని ఆమోదించింది. 100 కోట్లు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో. నిధుల సమీకరణ కంపెనీ వాటాదారుల ఆమోదం మరియు వర్తించే నియంత్రణ ఆమోదాల రసీదుకు లోబడి ఉంటుంది. ఇంకా, కంపెనీ క్యూ1ఎఫ్ వై25 (30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికం) కోసం నక్షత్ర ఆదాయాలను ప్రకటించింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ. 33991.60 లక్షలు. ఈబిఐటిడిఏ 28% వైవైవై నుండి రూ. 2080.93 లక్షలు (క్యూ1ఎఫ్ వై24) నుండి రూ. 2668.71 లక్షలు (క్యూ1ఎఫ్ వై25 ). పిఏటి 106% వై వై వై నుండి రూ. 231.86 లక్షలు (క్యూ1ఎఫ్ వై24) నుండి రూ. 477.83 లక్షలు (క్యూ1ఎఫ్ వై25 ). అంతకుముందు, విశాల్ ఫ్యాబ్రిక్స్ లిమిటెడ్ మార్చి 30, 2024న చిరిపాల్ టెక్స్‌టైల్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 37.72 శాతం వాటాను (షేరుకు రూ. 135 చొప్పున 1,170,500 షేర్లు) మొత్తం రూ. 158.02 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ కొనుగోలు చిరిపాల్ టెక్స్‌టైల్ మిల్స్‌ను విశాల్ ఫ్యాబ్రిక్స్‌కు అనుబంధ సంస్థగా చేస్తుంది. చిరిపాల్ టెక్స్‌టైల్ మిల్స్ వివిధ నూలు మరియు బట్టల తయారీదారు మరియు వ్యాపారి, మార్చి 31, 2023తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి రూ. 539.03 కోట్ల టర్నోవర్.

# రాష్ట్ర అనుబంధ కమిటీలలో జిల్లాలో ఇద్దరికీ అవకాశం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రియుడు బ్యూజే- ఐజేయు, రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కమిటీ కి అనుబంధం కమిటీ లను నియమించారు. ఇందులో మేడ్చల్ నుంచి మల్కాజిగిరి నియోజకవర్గం కు చెందిన సిహెచ్. బాలరాజు విశాలాంధ్ర రాష్ట్ర మాఫీసల్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా నియమితులైయ్యారు. రాష్ట్ర విలేకరులపై దాడుల నిరోధక కమిటీ కమిటీ సభ్యులు గా మేడ్చల్ కు చెందిన హరినాథ్ వార్త నియమితులయ్యారు. రాష్ట్ర అనుబంధ కమిటీలలో జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం కల్పించడం పట్ల జిల్లా అధ్యక్షకార్యదర్శులు గడ్డమీది బాలరాజు, వెంకట్ రాంరెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు.





# రు.30 వేలకే లడ్డును దక్కించుకున్న ఖాజాభాయ్

## 21 వేలకే లడ్డును దక్కించున్న సున్నం సాయి కుమార్ ముదిరాజ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16( నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏకదంత యూత్ అసోసియేషన్ వారి ఘననాతుడి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గణపతి లడ్డులను అసోసియేషన్ సభ్యులు వేలం పాట వేశారు. ఈ పాటలో మొదటి లడ్డును దేవేందర్ కట్టమైసమ్మ బస్తికి చెందిన అంబదాస్ కుమారుడు ఖాజా భాయ్ 30 వేలకు దక్కించుకొగా, రెండో లడ్డును జగద్గిరిగుట్టకు చెందిన సున్నం సాయికుమార్ ముదిరాజ్ 21 వేలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన లడ్డు లాటరీలో సున్నం లక్ష్మి విన్నర్ నిలిచి లడ్డును దక్కించుకున్నారు.. వీరికి అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం కూకట్పల్లి ఐడిఏల్ రంగాధముని చెరువులో గణేశుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో ఏకదంత యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# గణనాథునికి దర్శించుకుని ప్రత్యేక పూజలు

## బిజెపి నాయకులు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 16(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ లోని కురమ బస్తీ,వెంకటేశ్వర నగర్,పద్మా నగర్ ఫేస్-1,కాలనీల బస్తీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి గణనాదుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్, నల్లనాగులకృష్ణ, సాయిలు, చిత్తారి, సందీప్గౌడ్, మహేష్గౌడ్, మహేష్,శ్రవణ్,శ్యామ్ పాల్గొన్నారు





# నాసిరకం చైనీస్ చీప్‌లతో జాతీయ భద్రతకు ముప్పు




**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి-** నాసిరకం చైనీస్ చీప్ లతో జాతీయ భద్రతకు ముప్పు తుందని రాహత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కమల్ సోయి ఆరోపించారు సోమాజిగూడ మెల్కురి హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విమర్శించారు స్పాట్ కార్డుల్లో నాసిరకం చైనీస్ చిప్స్ వాడుతున్నారని దీనివల్ల జాతీయ భద్రతకు ముప్పు ఉందని ఆయన హెచ్చరించారు ఈ విషయాన్ని తెలంగాణ రవాణా శాఖ మంత్రికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ ప్రెస్ మీట్ పెట్టామని తెలిపారు రవాణా శాఖకు సంబంధించిన స్మార్ట్ కార్డులు పంపిణీ కలర్స్ ప్లాస్టిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు ఇచ్చారని స్మార్ట్ కార్డు ఆపరేటింగ్ సిస్టం ట్రాన్స్ఫర్ ట్రాన్స్పోర్ట్ అప్లికేషన్స్ నిబంధనలకు అనుగుణంగా లేవని ఆయన విమర్శించారు స్మార్ట్ కార్డులో హ్యాకింగ్ డేటా లీకు అనధికార ప్రవేశానికి ఆస్కారం ఉందన్నారు ఇది వినియోగదారులకు గోపికను ప్రమాదంలో పడేసేటట్టుందన్నారు స్మార్ట్ కార్డు వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని తగ్గిస్తుందని ఆయన విమర్శించారు భారతదేశంలో డేటా సమగ్రత పద్ధతి కోసం స్మార్ట్ కాదు ఆపరేటింగ్ సిస్టం సిస్టం ఫర్ ట్రాన్స్పోర్ట్ అప్లికేషన్ ఆమోదిత చిప్ల ద్వారా వాడకం అత్యంత కీలకమన్నారు లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు 2023 ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ నుంచి ఒక సంవత్సరానికి కాంట్రాక్ట్ పరిధిలో ప్రీపెయిడ్ సి బి సి 64 కే స్మార్ట్ కళ్ళు సపోర్ట్ చేయడానికి టెండర్ ఇచ్చారన్నారు అయితే ఈ కంపెనీ అనుకూలంగా లేని స్మార్ట్ కార్డు చేస్తున్నట్టు ఆయన విమర్శించారు నాసిరకం చిట్లతో చైనీస్ చిప్లతో సరఫరా చట్ట విరుద్ధమైన పద్ధతులను అనుసరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు మే 13 పోలింగ్ తర్వాత ఈ అంశంపై సమగ్ర పారదర్శకమైన దర్యాప్తు చేపడతామని హామీ ఇచ్చారని చెప్పారు మే 24న ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ టిడిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కు లేఖ రాశారన్నారు జూన్ 10న ఎన్ఐసి స్టార్ట్ టెక్నాల విభాగం రెండు వేరు వేరు కేటీఆర్ లతో 20 నెంబర్ కార్డులు అందుకున్నట్లు నిర్ధారించారని తెలిపారు మేకర్ మోడల్ గుర్తించడానికి ఓఈఎం తో పరీక్షించినప్పుడు చిప్ మేకింగ్ సామ్సంగ్ మోడల్ %ఖ3ఎ% 140 ఏ 12 కార్డులు నాన్ కంప్లైంట్ అని గుర్తించినట్లు ధృవీకరించారని ఆయన తెలిపారు కార్డులు నిబంధనలకు అనుగుణ కార్డులు సరైన నాన్నతో ఉన్నాయా లేదా అంశంపై వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

- కాంగ్రెస్ యువనేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- 2వ వార్డులో సొప్పరి రవికుమార్ ఆధ్వర్యంలో అన్నదానం





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (నవభూమి ప్రతినిధి):** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని 2వ వార్డు ముదిరాజ్ సంఘం వినాయకుడి మండపంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సోప్పరి రవికుమార్ (టోని) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పాల్గొని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం, అన్ని దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారని అన్నారు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని చెప్పారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ముదిరాజ్ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సోప్పరి రవికుమార్ (టోని)లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల దాసు, కౌన్సిలర్ నీళ్ల భాను, సుబ్బారు మల్లికా పాండు, శ్యాంలాల్, సోప్పరి సురేష్, నక్క శ్రీనివాస్,ముత్యాల సంతోష్ పాల్గొన్నారు.

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్
- పూజ, అన్నదానం కార్యక్రమాల కోసం రూ. 25 వేల చందా అందజేత



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (నవభూమి ప్రతినిధి):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలనీ కాంగ్రెస్ పార్టీ మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గణేష్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాచారం మండలంలోని మాల్ గ్రామంలో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం వినాయకుని పూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలకు అయ్యే ఖర్చును దొంతమోని సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులు రూ. 25 వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయాలు మానసిక వికాసాలుగా వెలుగొందుతున్నాయని అన్నారు. గణేష్ నిమజ్జనం వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీకాంత్, బాలకృష్ణ , దేరంగుల విజయ్, రామలింగం, శివ, మందడి ప్రశాంత్ రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వినాయక నిమజ్జనం

**హైదరాబాద్-నవభూమి:** భక్తులు ఏడాది పొడవునా ఎదురు చూసే వినాయక నిమజ్జన వేడుకకు రంగం సిద్ధమైంది.తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న లంబోదరుడి విగ్రహాలు మంగళవారం తెల్లవారుజాము నుంచే గంగ ఒడికి బయల్దేరనున్నాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నింటినీ ఆయా ప్రభుత్వ శాఖలు ఇప్పటికే పూర్తి చేశాయి. గతంతో పోలిస్తే ఈ దఫా గణపతి మండపాలు పెరిగాయి. దాదాపు లక్ష విగ్రహాలు హుస్సేన్‌సాగర్‌కు తరలి వస్తాయని, గురువారం వరకు నిమజ్జనాలు కొనసాగే అవకాశముందని పోలీసుల అంచనా. ఐదు లక్షల మంది భక్తులు వేడుకను తిలకించేందుకు సాగర్ పరిసరాలకు చేరుకుంటారని పోలీసులు లెక్కలేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రభుత్వ యంత్రాంగమంతా క్షేత్రస్థాయి పరిశీలనకు దిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బంజారహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి.. శోభాయాత్ర జరిగే మార్గాలు, హాజరుకానున్న భక్తులు, ఇతరత్రా అంశాలపై సమీక్ష చేశారు. అదే సమయంలో.. హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి సాగర్ చుట్టూ ఏర్పాట్లను పరిశీలించారు. ఖైరతాబాద్ గణపతికి ఎన్టీఆర్‌మార్గ్‌లో, బాలాపూర్ గణనాథుడికి ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

నగరవ్యాప్తంగా 73 చోట్ల నిమజ్జన ఏర్పాట్లు జరిగాయని, ఆయా కేంద్రాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు 10 కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు బల్దియా కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. నిమజ్జన వేడుకల్లో రంగు కాగితాలను వెదజల్లొద్దని సూచించారు. గణేశ్ యాక్షన్ టీంలు(జీఏటీ)లు ఏర్పాటు చేశామని, కార్మికులను అదనంగా మోహరిస్తున్నామని తెలిపారు.నిమజ్జనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలతో ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. గణపతి నిమజ్జనం కోసం 122 తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 35 లక్షల నీటి ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు.

నగరంలో గణేష్ నిమజ్జనం ప్రక్రియ సాఫీగా జరిగేందుకు సుమారు 16 వేల ఫ్లడ్‌లైట్లు, 130 డీజిల్, 80 మొబైల్ జనరేటర్లను ఏర్పాటు చేసినట్లు రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ వై.లింగారెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గ్రేటర్‌లోని 32 చెరువుల వద్ద సంబంధిత ఏర్పాట్లు చేపట్టామన్నారు. సోమవారం రాత్రి అంబర్‌పేటలో నిమజ్జనం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నిమజ్జనం వేళ విద్యుత్తు స్తంభాలు, లైటింగ్ టవర్లు ఎక్కొద్దని భక్తులకు సూచించారు.

ఖైరతాబాద్ సప్తముఖ గణపతి గంగమ్మ ఒడి చేరడానికి సిద్ధమయ్యాడు. ఈ మేరకు చివరి పూజ సోమవారం సాయంత్రం నిర్వహించారు. సకాలంలో నిమజ్జనం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసున్నామని ఉత్సవ అడహాక్ కమిటీ ప్రతినిధి మహేష్ యాదవ్ తెలిపారు. ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు నిమజ్జనం పూర్తి అవుతుందని పోలీసులు చెప్పారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే దర్శనం నిలిపివేసినా సోమవారం భక్తులు భారీగా తరలివచ్చారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కెఎం ప్రతాప్

### అన్నదానం కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 16: ( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, కురుమ బస్తీలో పంచముఖి యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన శ్రీ వినాయక మండపం వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ విచ్చేసి,శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచముఖి యూత్ అసోసియేషన్ సభ్యులు నార్ల కంటి విష్ణుకుమార్ కుర్మా, వై. కల్కి మూర్తి, నార్ల కంటి కిషోర్ కుమార్ కుర్మా, శ్రావణ్,అమిత్, సత్యం, నవీన్, మిశ్రా,ప్రణీత్, దినేష్, వంశీ, విష్ణువర్ధన్, అభిషేక్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ విద్యార్థులను అభినందించిన గాగిల్లాపూర్ కౌన్సిలర్ శంకర్ నాయక్



**కుత్బుల్లాపూర్గ, సెప్టెంబర్ 16: (నవభూమి ప్రతినిధి)** గత నెల యాదాద్రి భువనగిరి లో జరిగిన ఆగస్టు నాలుగోవ నేషనల్ లెవెల్ కరాటే అండ్ కుంగ్ ఫు టైక్వాండో ఛాంపియన్షిప్ గాగిల్లాపూర్ కుంగ్ ఫు , కరాటే మాస్టర్ నరేష్ మాస్టర్ ఆధ్వర్యంలో నేషనల్ లెవెల్ లో గాగిల్లాపూర్గండిమైసమ్మ విద్యార్థులు పాటిస్పేట్ మన గాగిల్లాపూర్ 8 మెంబర్స్ పాటిస్ట్ ట్ చేశారు. అక్షయ,స్ఫూర్తి, నాని, రోహి , ఫస్ట్ ప్లేస్ గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రేమ్ కుమార్, జై సింగ్, సాన్విక, వైశాలి, ధనుష్ సెకండ్ ప్లేస్ సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నారు, గ్రాండ్ ఛాంపియన్షిప్ గాగిల్లాపూర్, విద్యార్థులు సాధించారు. విషయం తెలుసుకున్న 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ గాగిల్లాపూర్ విద్యార్థులకు అభినందించారు ఇలాంటి ఛాంపియన్షిప్ మరెన్నో గెలుపొందాలన్నారు. నా సహాయ సహకారలు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం

- రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ పూజలు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన వినాయకుని దగ్గర నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమానికి వివేకానంద నగర్ కమిటీ సభ్యులు దేవినేని ప్రసాద్, రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో సూర్యనారాయణ లక్ష రూపాయలకు గణనాథుని లడ్డు దక్కించుకున్నారు. వారికి అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు సన్మానం చేసి లడ్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజ్ నగర అధ్యక్షులు ఈ సతీష్ రావు నాయుడు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, మూర్తి, కాలనీ మహిళలు, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి శోభాయాత్రలో మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు.

# తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

- బీజేపీ ఆదిభట్ల మున్సిపల్ అధ్యక్షుడు వీరాస్వామి గౌడ్
- పరేడ్ గ్రౌండ్లో విమోచన దిన వేడుకలకు తరలి రావాలి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 16 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు శిగ వీరస్వామి గౌడ్ డిమాండ్ చేశారు. ఎంఐఎం మెప్పు కోసమే సెప్టెంబరు 17ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణ విమోచనం కోసం ఎంతోమంది అమరులయ్యారని, వారి ఆత్మశాంతి కోసమైనా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం కూడా విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి నిర్వహించలేదని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అధికారికంగా నిర్వహిస్తామని మాట మార్చి ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ వర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన థింక్ గురు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సంధర్భంగా మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సతీష్, కాజీపల్లి మాజీ సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, బాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, యాది రెడ్డి, ఆకుల అశోక్, విద్యా సాగర్, వినోద్ గౌడ్ మరియు నిర్వాహకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి-** సెక్రటేరియట్ ఎదుట మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు.

## భజన బృందానికి సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్16 (నవభూమి):** శ్రీ వెంకటేశ్వర మణికంఠ దేవాలయములో విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ భజన బృందము, భక్త మార్కండేయ భజన బృందము అఖండ సంగీత భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ జిల్లా గాయకులు చీకట్ల లచ్చయ్య, చీపెల్లి రాజ మల్లయ్య అనుమాండ్ల సుధాకర్, దండే రవీందర్, వల్లాల సంతోష్ పాల్గొన్నారు. వీరందరినీ ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, దండే రమాదేవి, చల్ల శివారెడ్డి , హనుమండ్ల శేఖర్, దండే కావ్య ,చిలుకునూరి శ్రీలక్ష్మి, చెట్పల్లి సరళ పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం వద్ద గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని అయ్యప్ప సేవా సమితి మహిళలందరూ గణేష్ చాలీసా పారాయణం పది రోజులపాటు ప్రతి రోజు నిర్వహించారు

## వీసా ట్రీ కన్సుల్టేన్సీ కార్యాలయం ప్రారంభించిన షేరీ సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన వీసా ట్రీ కన్సుల్టేన్సీకార్యాలయ ప్రారంభోత్సవానికి కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు రేష్మ, ఫణీంద్రకుమార్, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రెమిడి రామకృష్ణారెడ్డి, శేషగిరి నాయుడు, అచ్యుత్ రెడ్డి, కన్సల్టెన్సీ యజమానులు కొత్త కిరణ్ గుప్త, కొత్త అరుణ్ గుప్త, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భుజంగరావు, శ్రీనివాసరావు, అశోక్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,మాధవ రెడ్డి, బసవయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ సభ్యులకు సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్ 16 (నవభూమి):** చొప్పదండి పట్టణంలోని 13వ వార్డులో యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ సభ్యులను లెక్చరర్ జక్కని పోచయ్య సోమవారం సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామ గణేష్ నవరాత్రి ఉత్సవాలు గత 24 సంవత్సరాల నుండి కుల మతాలకతీతంగా నిర్వహిస్తున్నారు. యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ జహీరుద్దీన్ ను, సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ఇలాగే ఐకమత్యంగా ఉండి ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు కూడా చేసుకుంటూ ముందుకు సాగాలని కోరారు. యంగ్ బాయ్స్ యూత్ సభ్యులు సంజీవ్, మంద చందు, కన్నయ్య, శ్యామ్, శేఖర్, రమేష్, కాజు, షాబీర్, , మోహన్, లక్ష్మణ్, ప్రవీణ్, కుమార్, శ్రీరామ్, యుగేందర్, అఖిల్, బోడిగే శేఖర్, బట్టు నవీన్ పాల్గొన్నారు.

## నేడు గోవింద్ హొటల్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

### పార్టీ శ్రేణులకు అభిమానులకు పిలుపు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం ఉదయం 10:00 గంటలకు శుభోదయ కాలనీ ఎల్లమ్మబండ రోడ్డు లో గల గోవింద్ హొటల్ చౌరస్తా హనుమాన్ టెంపుల్ దగ్గర తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరుగుతుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, విద్యార్థి విభాగం నాయకులు, మహిళా నాయకురాలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పార్వతి తనయ, మమ్మేలా రావయ్యా

### బాలాపూర్ మహా గణనాథుడిని సేవలో పార్లమెంట్ సభ్యులు డికె అరుణమ్మ, శ్రీరాములు అందెల



**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**సోమవారం రోజు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ మహా గణనాథుడిని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు, జెపిసి కమిటీ మెంబర్ డి కె అరుణ, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న మహాగణాధుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని తెలిపారు ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి అరుణమ్మ కి ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి,బడంగ్ పేట్ బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నవారు శ్రీనివాస్ రెడ్డి,గడ్డం వెంకటేష్,కొంతం సంపత్ రెడ్డి,సమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కళ్లెం లక్ష్మారెడ్డి, జోరాల ప్రభాకర్,గుండె నాగార్జున,రావుల మల్లేష్, దొడ్డి శ్రీశైలం,రేసు నర్సింహారెడ్డి,గుండె గణేష్ బాబు,గడ్డం మధు, తదితరులు పాల్గొన్నారు





## ఘననాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్–నవభూమి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్లోని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ సెవెన్ లో శ్రీరామ్ సేన యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అమల దంపతులు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినారు

## రెడ్ మిక్స్ లారీ ఢీకొని వాచ్ మెన్ మృతి: పరారైన లారీ డ్రైవర్







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:(నవభూమి ప్రతినిధి)** వేగంగా వస్తున్నా రెడ్ మీక్స్ లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి, బైక్ ను ఢీకొనడంతో వాచ్ మెన్ రామేశ్వరం మృతి చెందిగా,భార్య గాయపడిన సంఘటన దుండిగల్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది.ఫోలీసుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భౌరంపేట్ హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద వేగంగా వస్తున్నా రెడ్ మిక్స్ లారీ మాలమలుపు వద్ద అదుపుతప్పి, బైకు మీద వస్తున్నా వాచ్ మెన్, రామేశ్వరం ,లారీ కిందపడి అక్కడిక్కడే మృతి చెందగా,భార్యకు గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ లారీ వదిలేసి, పరారయ్యాడు . మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ కేసును దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## టియుడబ్ల్యూజే రాష్ట్ర సబ్ కమిటీ గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యులుగా శ్రీనివాసచారీ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16:( నవభూమి ప్రతినిధి)** టియుడబ్ల్యూజే, రాష్ట్ర సబ్ కమిటీ గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యులుగా వికారాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు అక్రిడేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసచారిని నియమిస్తూ రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్నది ఈ నియామకాన్ని సంబంధించి నియామక పత్రాన్ని రాష్ట్ర టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కోశాధికారి వెంకట్ రెడ్డి మేడ్చల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు బాలరాజ్ రంగారెడ్డి జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఉన్నారు



## గణేష్ పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు శేరీ సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేపీహెచ్ బీ కాలనీలో గల వివిధ వినాయక మండపాలను కూకట్పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు, (దేశాల్ ), మహిళా నాయకురాలు రేష్మ, ఫణీంద్ర, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణ రెడ్డి, గిరి నాయుడు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయకుడికి కాంగ్రెస్ నేత నాగరాజు ప్రత్యేక పూజలు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోగల గౌతమ్ నగర్ డివిజన్, ఇందిరా నెహ్రూ నగర్ లో స్థానికులు ఏర్పాటు చేసినా వినాయక మండపంలో గణనాథుడికి మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నేత కన్నమల్ల నాగరాజు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక శోభా యాత్రలను ప్రజలంతా శాంతి సామరస్యముతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మద్యం దుకాణాల బంద్

**- ఉల్లంఘునులపై చట్టపరమైన చర్యలు**

**- సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి**



**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 16:** గణేష్ నిమజ్జనం సందర్భంగా 17, 18 తేదీలలో వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేయాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణా ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 కింద లభించిన అధికారాల ప్రకారం సీపీ సోమవారం ప్రకటన జారీ చేశారు. శాంతి భద్రతలు, ప్రశాంతత దృష్ట్యా 17వ తేదీ ఉదయం 6:00 గంటల నుండి 18వ తేదీ సాయంత్రం 6:00 గంటల వరకు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని రెస్టారెంట్‌లు, స్టార్ హొటళ్ళలోలోని బార్‌లు, రిజిస్టర్డ్ క్లబ్‌లతో సహా మద్యం దుకాణాలు, బార్‌లు మూసివేయాలని సూచించారు. ఈ నోటిఫికేషన్‌ను ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని ఎస్‌హెచ్‌ఓలకు అందరికీ అధికారం ఉంటుందని సీపీ అవినాష్ మహంతి తెలిపారు.

## వివేకానంద నగర్ డివిజన్ గణేశ్ పూజల్లో పాల్గొన్న రోజాదేవి రంగారావు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని పలు ప్రాంతాలలో గణేష్ మండపాలను వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సుమిత్రానగర్ కనకదుర్గమ్మ గుడి, మాధవరం నగర్ కాలనీ బి అండ్ సి బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్, దీనబంధు కాలనీ పి జె ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా, వెంకటేశ్వర్ 35 బ్లాక్, నల్ల పోచమ్మ గుడి వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్, రోడ్ నెంబర్ 11 వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్, సంతోషి మాత టెంపుల్ వెంకటేశ్వర్ నగర్ 34 బ్లాక్ జయనగర్ లలో ఏర్పాటు చేసిన ఏకదంతుడికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ను ఆహ్వానించిన విశ్వకర్మ బ్రహ్మాణ సంఘం

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 16:( నవభూమి ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిశారు. ఆయా కాలనీలో ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వాటిని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, విశ్వకర్మ భగవానుడి జయంతి ఉత్సవానికి మాజీ ఎమ్మెల్యే ను ఆహ్వానించారు.





# రాష్ట్రంలో రెండు రకాల వరదలతో ప్రజలు తిప్పలు పడుతున్నారు

- **తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు**
- **సీఎం రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డ హరీష్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి–** రాష్ట్రంలో రెండు రకాల వరదలతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. ఒకటి వర్షాలతో వచ్చిన వరద అయితే, రెండు చిల్లర ముఖ్యమంత్రి అబద్దాల వరద. వరదలతో వచ్చిన బురదను కడుక్కోగలుగుతున్నం. కానీ ముఖ్యమంత్రి నోటి నుంచి వస్తున్న మురుగు బురదను మాత్రం కడగలేకపోతున్నాం. మోరీల కంపును మించి పోయింది ముఖ్యమంత్రి నోటి కంపు ప్రభుత్వంలో ఉన్నాననే సోయి లేదు. ముఖ్యమంత్రి కుర్చీ మీద కూర్చొన్నా అనే ఇంగితం లేదు. నాకు గాకున్నా నా కుర్చీకన్నా మర్యాద ఇవ్వమని మొన్నే ఎక్కడో అన్నారు. నీ మర్యాద ఎట్లాగు పోగొట్టుకున్నవ్. కుర్చీ మర్యాదను కూడా కాలరాసినవ్ నీకు నీ బాషలోనే జవాబు ఇవ్వడం నిమిషం పని. కానీ ఆ భాష మాట్లాడటానికి నాకు విజ్ఞత అడ్డు వస్తున్నది. పదే పదే నా పొడుగును గురించి దుర్భాషలాడుతవ్. అవును నేను పొడుగే. తెలంగాణ ఉద్యమం నన్ను మరింత ఎత్తుకు చేర్చింది నీ బుద్ధి కురుచ. నీ చరిత్ర కురుచ. నీ భాష కురుచ. నీ కురుచ తనం వల్ల నీకు కల్గిన ఆత్మనూన్యత వల్ల పదే పదే నా పొడుగు గురించి మాట్లాడువ్. అవును నేను తాటి చెట్టంత ఎదిగిన. నువ్వు వెంపలి చెట్టంత కూడా ఎదుగలే. లిల్లీపుట్ అని నేను ఆనలేనా. సన్నాసి అని నేను అనలేనా.. నా ఎత్తు ఎంత ఉంటే ఎందుకు. ఇప్పటికీ 20 సార్లు మాట్లాడివ్ నా ఎత్తు గురించి. నా ఎత్తు గురించి ఆలోచించడం మానేసి రైతుల గురించి ఆలోచించు నువ్వు రుణమాఫీ చెయ్యలేదని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా సిగ్గులేకుండా మాట్లాడుతున్నవ్ నీ దుర్మార్గ నిబంధనల వల్ల రైతు సురేందర్ రెడ్డి ప్రాణాలు తీసుకున్నాడు. రుణమాఫీ పూర్తి చేశా అని మాట్లాడావు. దేవుళ్ళ మీద ఓట్లు పెట్టినవ్. అబద్ధాలు చెప్పినవ్. రుణమాఫీ అయిందని నిరూపిస్తావా? ఎక్కడికి పోదాం రేవంత్ రెడ్డి. నీ కొండారెడ్డిపల్లి చౌరస్తాకి పోదాం. లేదా మా సిద్దిపేట వెంకటాపురం పోదాం. వెంకటాపురం గ్రామంలో 122 మందికి అయితే అయితే 82 మందికి కాలేదు. కోటి 13 లక్షల 74 అయితే, కోటి 5 లక్షల మాఫీ జరగలేదు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావ్. సురేందర్ రెడ్డి అనే రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు. నువ్వు ఫెయిల్యూర్ కావడం వల్లే ఆత్మహత్య జరిగింది. 31 వేల కోట్లు జరిగితే 17 వేల కోట్లు చేసావ్ సగం కూడా కాలేదు. రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేనీ సన్నాసి అని నేను అనలేనా? పంట బోనస్ను భోగాస్ చేసిన సన్నాసి అను నేను అనలేనా? ఆర్గ్గారంటీ అని చెప్పి మాట తప్పిన సన్నాసి అని అనలేనా? పింఛన్ 4000 అని మాట తప్పిన సన్నాసి అని నేను అనలేనా.? మహిళలకు 2500 రూపాయలని మాట తప్పిన సన్నాసి అని నేను అనలేనా? ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాట తప్పిన సన్నాసి అని నేను అనలేనా? 100 సార్లు సన్నాసి అంటా.. కానీ నాకు విలువలున్నాయి. నీలాగా నోరు పారేసుకోలేను. రుణమాఫీ చేసిన వారి వివరాలు నువ్వు నాకు పంపడం కాదు, కానీ వారి వివరాలు మీకు పంపిస్తున్నా ఒక వేలు నాకు చూపిస్తే నాలుగు వెళు ్ళ నీకు చూపిస్తాయి. రైతుల కళ్ళలో ఆనందం కాదు, కన్నీళ్లు తెప్పించావ్ రైతు భరోసా, సన్నాలకు బోనస్, గ్యరెంటీలు అని చెప్పి మాట తప్పిన సన్నాసి ఎవడు అని అడుగుతున్నా.. రెండు లక్షల పైన ఋణం ఉంటే మాఫీ చేస్తం అని సీఎం అంటడు వ్యవసాయ మంత్రి ఏమో కట్టండి అంటాడు మీ మంత్రులకు సుతి లేదు, నీ క్యాబినెట్ సుతిలేదు నీదేం క్యాబినెట్ రెండు లక్షల పైన మిత్తి ఉంటే కట్టిన వాళ్ళ లిస్ట్ పంపుతున్నా వాళ్లకు మాఫీ చెయ్యి దమ్ముంటే తుమ్మల చెప్పింది కరెక్టా. సీఎం కరెక్టా.. రెండు లక్షల రుణమాఫీ మీద ఎవరు కరెక్ట్. మాట మీద లెవ్వ ఎవరు సన్నాసి నేను ఎక్కడ దాక్కున్న అంటున్నావ్. నీ గుండెల్లో నిద్ర పోతున్నా.. నిన్ను నిద్ర పట్టనీయకుండా సగం రుణమాఫీ చేయించా మిగతా సగం చేయించే దాకా నిన్ను వదిలిపెట్టి రేవంత్ రెడ్డి రోజూ నీ వెంటే పడుతున్నా యాదాద్రి దేవుడి దగ్గర కూడా ఎక్స్ పోన్ చేసిన అసలు ఫోర్త్ సిటీ ఎక్కడిది.? కేసీఆర్ , కేటీఆర్ కృషి చేసి 1500 కోట్లు ఖర్చుపెట్టి 12 వేల ఎకరాలు సేకరించారు. నువ్వు అక్కడ రియల్ ఎస్టేట్ చేసే ప్రయత్నం చేస్తున్నవ్ వంట అంత అయ్యాక వడ్డించేందుకు వచ్చావ్ కాంగ్రెస్ అధికారంలోకి వస్తె భూములు వాపస్ అన్నావు. అయితే పార్మా సిటీ పెట్టు లేదంటే భూములు ఇవ్వు. ఈ డ్రామా ఏమిటి. ఉచిత కరెంటు ఉత్త కరెంటు చేసినవు నిజమైన ఉచిత కరెంటు ఇచ్చింది కేసీఆర్ మోటార్లు కాలకుండా కేసీఆర్ కరెంట్ ఇచ్చారు. అన్ని పగటి కలలు. రెండు సార్లు గెలుస్తారట



కాంగ్రెస్ అంత సీన్ లేదు. రాజస్థాన్, చతీస్ ఘడ్ లో కాంగ్రెస్ గెలిపిస్తే 5 ఏళ్ల లోపు ప్రభుత్వాలు పోయాయి. నీ అదృష్టం బాగుండి ఐదేళ్లు ఉంటావ్. మంచిగా ప్రవర్తించు. ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే సారికి పోతుంది. 18 ఏళ్ల తర్వాత టీచర్ ట్రాన్స్ఫర్ చేశారట. 2018 లో కేసీఆర్ ట్రాన్సఫర్ చేసింది వాస్తవం కాదా ముఖ్యమంత్రి పదవి ఇజ్జత్ తెస్తున్నవ్. అడ్డగోలుగా అబద్ధాలు చెబుతున్నావ్ నీ పరువూ నువ్వే టెస్తున్నావ్ కుర్చీ గౌరవం తగ్గించావ్ పాఠశాలల్లో ఉచిత కరెంటు అని ఉత్తా మాటలు చెబుతున్నడు కేసీఆర్ స్కూల్స్ కి గ్రాంట్స్ ఇస్తే నువ్వు అది బంద్ చేసి స్కూల్ కరెంట్ బిల్లులు కడుతున్నావ్. రేవంత్ రెడ్డి మనోడే అన్నడు. నేనే గాంధీని పంపిన అన్నడు. శ్రీధర్ బాబు ఏమో బి ఆర్ ఎస్ వాళ్లు కొట్టుకున్నరు. కాంగ్రెస్ అని ప్రచారం చేస్తున్నారు. మా ఎమ్మెల్యే కాదు అన్నాడు గాంధీ అసలు ఎవరి వాడు. సీఎం మాటలు చూస్తే తానే దాడి చేయించా అని అంటున్నాడు. పైకి హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని సన్నాయి నొక్కులు నొక్కారు రీజినల్ రింగ్ రోడ్డు కోసం తెగ కష్ట పడ్డాం, మంజూరు చేయించాం అంటున్నాడు కిషన్ రెడ్డి 2022 డిసెంబర్ 6 ఏమన్నాడు భారత్ మాల ప్రాజెక్టు లో రీజినల్ రింగు రోడ్డు ఇంక్లూడ్ అయ్యింది అన్నడు నార్త్ సైడ్ మేము చేయించాం. సౌత్ సైడ్ చేయించు. ఆ ప్రతిపాదనలు పంపామ్. శాంక్షన్ చేయించు. బి ఆర్ ఎస్ హయాంలో చేసింది కూడా మేమే చేసినం అని చెబుతావు ఈ అబద్ధాలు వింటే అబద్ధాలు కూడా హుసేన్ సాగర్ లో దుకుతాయి. రేవంత్ ఉండగా నేను ఎందుకని రుణమాఫీ, టీచర్ల ట్రాన్స్ఫర్, బోనస్, రీజినల్ రింగ్ రోడ్డు, ఫోర్త్ సిటీ ఇలా ఒక్కరోజే పది అబద్ధాలు మాట్లాడారు. 31 వేల కోట్లు చెల్లించు. %దీతీం% నీ వెంట పడుతుంది. రుణమాఫీ పూర్తిగా చెయ్యి బాధ్యతగా మాట్లాడు. ఎదుటి వారిని అగౌర పరచకు. మేము కూడా మాట్లాడ వాల్సి వస్తుంది దంచుల్రు, కొట్టురి, చింత కాయ కొట్టుర్రి అంటే కింది స్థాయిలో గొడవలు జరగవా. ఈ రాష్ట్ర బ్రాండ్ దెబ్బ తినడం నీ వల్లే కదా 9 నెలల్లో 9 మత కలహాలకు జరుగాయి. చిల్లర రాజకీయాలు మాట్లాడకు. 40 లక్షల్లో 20 లక్షల మందికి రుణమాఫీ చేసావు. రేషన్ కార్డు నిబంధన పెట్టు కోతలు విధించారు నాడు రేషన్ కార్డు లేదు అని ఇప్పుడు కార్డు చూసి అమలు చేస్తున్నారు

# రేవంత్ రెడ్డి తన దీన స్థితిని బయటపెట్టారు

- **ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ఎద్దేవా**
- **కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు మొదలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి–** రేవంత్ రెడ్డి నిన్న తన దీన స్థితిని బయటపెట్టారు రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వంతో మాట్లాడారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి హై కోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు స్టార్ట్ అయ్యాయి పార్టీ మారిన పదమంది ఎమ్మెల్యేలు అభద్రతాభావంతో ఉన్నారు రేవంత్ రెడ్డి ప్రజలను నమ్మించి మోసం చేశారు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు హైకోర్టు తీర్పు తర్వాత పది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరాము మాకు సమాధానం చెప్పలేక పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి అరికేపూడి గాంధీని ఉసికొల్పారు పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి రేవంత్ రెడ్డి చేయించారని మేము అన్నాము నిన్న రేవంత్ రెడ్డి మా వాళ్లే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని చెప్పారు ఖమ్మం జిల్లాలో వరద భాదితుల వద్దకు వెళ్తే గూ%శీ%డాలను పంపి మాపై దాడులు చేశారు కొల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీధర్ రెడ్డి అనే నాయకుడిని హత్య చేశారు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆటవిక పాలన చేస్తున్నారు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీజీపీ,హోం సెక్రటరీ స్పందించాలి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోతున్నారు రేవంత్ రెడ్డి అసెంబ్లీకి వచ్చినప్పుడల్లా గొడవ జరుగుతోంది రుణమాఫీ విషయంలో సీఎం అబద్దాలు చెప్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై త్వరలో డీజీపీ,హోం సెక్రటరీ, గవర్నర్ ను కలుస్తాము మాకు తెలంగాణలో న్యాయం జరగకపోతే రాష్ట్రపతిని కలిసి తెలంగాణలో పరిస్థితులపై వివరిస్తాము ....ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ... .. పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి తానే పంపించానని నిన్న సీఎం చెప్పారు స్వయంగా ఎమ్మెల్యే ఇంటిపై దాడికి పంపించామని చెప్పడం సిగ్గుచేటు శ్రీధర్ బాబు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుతున్నారని అన్నారు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా...? నన్ను ఎందుకు హత్య చేయాలని అనుకుంటున్నారో సీఎం చెప్పాలి రాష్ట్రంలో సమస్యలపై మాట్లాడుతున్నందుకే నాపై దాడులు చేస్తున్నారా...? పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపైకి మా వాళ్లే వెళ్లారని సీఎం చెప్పినా డీజీపీ,హోం సెక్రటరీ ఎందుకు స్పందించాలి సీఎం రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలి గవర్నర్ ను కలిసే



అంశంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాము సిద్దిపేటలో హరీష్ రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు సైబరాబాద్ సీపీ డైనమిక్ గా ఎందుకు పని చేయడం లేదు ఏసీపీ,సిఐపై చర్యలు ఎందుకు తీసుకోలేదు ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగితే సైబరాబాద్ సీపీ ఎందుకు స్పందించలేదు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎవరిని విడిచిపెట్టము ఒకరిని అరెస్టు చేసి మరొకరిని విడిచిపెట్టడం వీపు చింతపండు అయినట్లా...? ఓటుకు నోటు కేసులో వీపు చింతపండు కాలేదా...? గుర్నాథ్ రెడ్డి కొడంగల్ లో రేవంత్ రెడ్డి వీపు చింతపండు చేయలేదా...? పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ ప్రజలు రేవంత్ రెడ్డి వీపుని చింతపండు చేయలేదా రేవంత్ రెడ్డిది కేసీఆర్ స్థాయి కాదు రేవంత్ రెడ్డి నా ఇంటికి వచ్చి కాళ్ళు మొక్కి పీసీసీ ప్రెసిడెంట్ చేయమని అడగలేదా...? రేవంత్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్ ను చేసింది నేనే రేవంత్ రెడ్డిని గద్దెదించే వరకు పోరాటం చేస్తాను తెలంగాణ నీ అయ్య జాగీరు కాదు నాకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి ఏనాడైనా నాపై దాడి జరిగితే దానికి బాధ్యత రేవంత్ రెడ్డిది రేవంత్ రెడ్డిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

# కుంగిన గుంతను త్వరగా పూడ్చివేయాలి

**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 16:** రోడ్డు కుంగిపోవడంతో ఏర్పడిన భారీ గుంతను త్వరగా పూడ్చివేసి రాకపోకలను పునరుద్ధరించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.

చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ వద్ద గల శాంతి నగర్ లో రోడ్డు కుంగిపోయి ఏర్పడిన భారీ గుంతను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఓపెన్ నాలలోని నీరు డ్రైనేజీ మ్యాన్ హోల్ లోకి చేరడంతో 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతులో రోడ్డు కుంగిపోవడంతో భారీ గుంత ఏర్పడిందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

కలగకుండా వీలైనంత త్వరగా మరమ్మతు పనులను పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరించాలని అధికారులకు చెప్పారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి చందానగర్ డివిజన్ జనరల్ మేనేజర్ బ్రిజేష్ కుమార్, డీజీఎం వేంకటేశ్వర్లు, మేనేజర్ బిక్కులాల్, కాలనీవాసులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణారావు, భవాని చౌదరి, ఉన్నారు.





# మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం

- **పదేళ్లూ అధికారంలో ఉండీ తెలుగు తల్లి విగ్రహాన్ని పెట్టలేకపోయారు..**
- **బీఆర్ఎస్కై విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





**హైదరాబాద్, సెప్టెంబర్ 16, నవభూమి ప్రతినిధి–** ఇది రాజకీయ వేదిక కాదు..ఇక్కడ రాజకీయాలు ప్రస్తావించడం నాకు ఇష్టం లేదు. కానీ కొంతమంది చిల్లరమల్లరగా మాట్లాడేవారికి ఈ వేదికగా నేను కొన్ని విషయాలు గుర్తు చేయదలచుకున్నా.. అడ్డగోలుగా వేలకోట్లు కూడబెట్టుకున్న వాళ్లకు త్యాగం అంటే ఏమిటో గుర్తు చేయదలచుకున్నా దేశ స్వాతంత్ర్యం కోసం జైల్లో మగ్గిన చరిత్ర పండిట్ జవహర్ లాల్ నెహ్రూది దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం కోల్పోయిన కుటుంబం నెహ్రూ కుటుంబం.. 563 సంస్థానాలను దేశంలో విలీనం చేయించి దేశ సమగ్రతను కాపాడిన ఘనత నెహ్రూది. మతకల్లోలాలతో దేశంలో రక్తం ఏరులై పారుతుంటే దార్శకనికతను ప్రదర్శించి శాంతిని నెలకొల్పింది నెహ్రూ కాదా?. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని దేశ భవిష్యత్ కు పునాదులు వేసిన ఘనత నెహ్రూది నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ మనకు అందించిన సంపద. కొంతమంది సన్నాసులు వారసత్వ రాజకీయల గురించి మాట్లాడుతున్నారు.. నెహ్రూ బ్రతికి ఉండగా ఇందిరా గాంధీ ఏ పదవి తీసుకోలేదు ఇప్పటికీ ఇందిరమ్మను పేదలు దేవతలా పూజిస్తున్నారు. బ్యాంకుల జాతీయకరణ చేసి పేదల అభివృద్ధికి కృషి చేశారు. రాజభరణాలు రద్దు చేసి ఘనత ఇందిరాగాంధీ గారిది. దళిత,గిరిజన, బలహీన వర్గాల ఆత్మగౌరవం పెరిగేలా భూములు పంచి పెట్టిన ఘనత ఇందిరమ్మది పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలకు సొంతింటి కలను నిజాం చేసింది ఇందిరమ్మ కాదా? లంబాడాలను ఎస్టీలలో చేర్చింది ఇందిరమ్మ కాదా? దేశంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? దేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకు కృషి చేసిన త్యాగశీలి ఇందిరమ్మ.. దేశానికి నాయకత్వ సమస్య వచ్చినపుడు దేశ ప్రజల కోసం ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారు. దేశ భవిత యువత చేతుల్లో ఉండాలని 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ కాదా? రాజ్యాంగాన్ని సవరించి గ్రామ పంచాయతీలకు నిధులు చేరేలా సంస్కరణలు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీది కాదా? స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ కాదా? ఆడబిడ్డలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించింది రాజీవ్ కాదా..? ఐదేళ్లపాటు మహిళలకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వని సన్నాసులకు మాహిళల ఆత్మ గౌరవం గురించి ఎలా తెలుస్తుంది.? దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్ పరిచయం చేసి ఉండకపోతే... కేటీఆర్ గుంటూరులో ఇడ్లీ,వడ అమ్ముకునే వాడు.. లేకపోతే సిద్దిపేటలో చాయ్ అమ్ముకునే వాడు.. రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను పరిచయం చేయడం వల్లే కేటీఆర్ ఈ స్థాయికి చేరారు. వాళ్లకు అధికారం పోయినా మదం దిగలేదు.. రాజీవ్ గాంధీ మరణించినా సోనియమ్మ ఏ పదవీ తీసుకోలేదు. 2004 నుంచి 2014 వరకు సోనియా, రాహుల్ ఏ పదవీ తీసుకోలేదు. ప్రాణ త్యాగం అంటే ఇందిరా, రాజీవ్ లది. పదవీ త్యాగం అంటే సోనియా, రాహుల్ గాంధీలది. తెలంగాణ బిడ్డ పీవీని దేశ ప్రధానిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. దుర్మార్గుల్లా పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని, పదవులు పంచుకున్న వాళ్లా కుటుంబ పాలన గురించి మాట్లాడేది.. గడీలలో గడ్డి మొలవాల్సిందేనని ఆనాడు చాకలి ఐలమ్మ చెప్పింది. ఐలమ్మ స్ఫూర్తితో రాజీవ్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా.. మీ ఫామ్ హౌస్ లలో జిల్లెళ్ళు మొలవాల్సిందే.. అప్పటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు.. వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్, ప్రగతి భవన్ కట్టు కున్న మీకు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మేం రాజీవ్ విగ్రహం పెడతామనాగానే వీళ్లకు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తొచ్చిందట.. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహం ఇక్కడ పెట్టడం సముచితం కాదా అని తెలంగాణ ప్రజలను అడుగుతున్నా. రాజీవ్ గాంధీ విగ్రహం తొలగిస్తామని కొందరు సన్నాసులు మాట్లాడుతున్నారు.. ఎవడ్రా తొలగించేది... ఎవడొస్తాడో చూస్తా.. పదేళ్లు మీకు సోయి లేదు కాబట్టే... మేం సచివాలయంలో తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం తెలంగాణ పరిపాలనకు గుండెకాయ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి చూపిస్తాం.. డిసెంబర్ 9లోగా తెలంగాణ తల్లి విగ్రహం అక్కడ ఉంటుందని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నాం.. ఆశ్రయం ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే చివరి చూపుకు కూడా వెళ్లని దుర్మార్గుడు కేసీఆర్.. కానీ మేం %××ఌ% కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టాం తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించాం.. కేసీఆర్ అధికారం పోయిందన్న అక్కసుతో ఉంది. అందుకే కొంతమంది చిల్లరగాళ్లను మనపైకి ఉసిగొల్పుతున్నారు. కాలకేయ ముఠా మిడతల దండుగా మారి తెలంగాణను మింగేసేందుకు మళ్లీ ఊళ్లమీదకు రాబోతోంది.

తెలంగాణ ప్రజలారా అప్రమత్తం కండి... ఈ మిడతల దండును తెలంగాణ పొలిమేరలకు తరమాలి.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధం లేని

# రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెట్టడం శోచనీయం

- **విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ,బీఆర్ఎస్ నేతలు సోమ భరత్ కుమార్ , సి .రాకేష్ కుమార్**
- **అమరజ్యోతి పక్కనే తెలుగు తల్లి విగ్రహం పెట్టాలని కేసీఆర్ భావించారన్న మాజీ మంత్రి**





**హైదరాబాద్, సెప్టెంబర్ 16 నవభూమి ప్రతినిధి–** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదుట పెట్టడం శోచనీయం సోనియాగాంధీ మెప్పు కోసం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారు ఢీల్లి బాసులను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మను తాకట్టు పెట్టారు తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని కేసీఆర్ ప్లాన్ చేశారు తెలంగాణ తల్లి విగ్రహంతో పాటుగా ఒక ప్లాజాను ఏర్పాటు చేయాలని కేసీఆర్ భావించారు పోలీస్ స్టేషన్,ఫుడ్ కోర్ట్స్, బస్ స్టాప్ కట్టాలని కేసీఆర్ అనుకున్నారు జూన్ 28 వ తేదీ 2023 లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం డిజైన్స్ రూపొందించింది జులై 2023 లో కొన్ని డిజైన్స్ తెప్పించాము ఒక వైపు తెలంగాణ సెక్రటేరియట్,మరో వైపు తెలంగాణ అమర జ్యోతి మధ్యలో తెలంగాణ తల్లిని పెట్టాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు తెలంగాణ ఆత్మ లింక్ ను రేవంత్ రెడ్డి కట్ చేసి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారు తెలంగాణతో కేసీఆర్ కు ఉన్న పేగుబంధం రేవంత్ రెడ్డికి లేదు ఎలాంటి సందర్భం లేకుండా రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభిస్తున్నారు హామీలు అమలు చేయలేకపోతున్నారు కాబట్టి ప్రజల్లో ఉన్న అసంతృప్తిని డైవర్ట్ చేసే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నారు కేసీఆర్ మంచిని కొనసాగించవద్దని రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు మేము అధికారంలోకి వచ్చాక తెలంగాణ తల్లి గౌరవం పెరిగే విధంగా చర్యలు ఉంటాయి తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనసాగించాలని అమరజ్యోతిని కేసీఆర్ నిర్మించారు అమెరికాలో ఉన్న చికాగో బీన్ కంటే పెద్దదిగా తెలంగాణ అమరజ్యోతి నిర్మాణం జరిగింది తెలంగాణ అమరజ్యోతిని ప్రజలకు అందుబాటులోకి తేవడం లేదు కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేయాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్ కట్టిన సెక్రటేరియట్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో మాత్రం రేవంత్ రెడ్డి కూర్చుంటున్నారు ఎన్నికల సమయంలో అమరుల కుటుంబాలను రెచ్చగొట్టి వాడుకున్నారు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామనే భ్రమల నుండి రేవంత్ రెడ్డి బయటకు రావాలి తెలంగాణ అమరజ్యోతిలో ఏం జరగేలేదు.కట్టడంపై అపోహలు వుంటే తొలగించుకోవాలి తెలంగాణ అమరజ్యోతిని చూడటానికి ప్రజలకు అనుమతి ఇవ్వాలి నెక్లెస్ రోడ్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం కేసీఆర్ నిర్మించారు పార్లమెంట్ నమూనాలో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించారు అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రజలను అనుమతించడం లేదు అంబేద్కర్ జయంతి రోజు సీఎం,మంత్రులు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళలేదు రేవంత్ రెడ్డికి అహంకారం ఎందుకు కేసీఆర్ కట్టినందుకే అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రజలను అనుమతించడం లేదా...? మేము అధికారంలోకి వచ్చాక ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకుంటాము తెలంగాణ తల్లి విగ్రహాన్ని మేము గుడి కట్టి గుడి లోపల పెడదామని అనుకున్నాం

# గణనాథుని పూజలు, అన్నదానం కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొంట పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్,16 ( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ వర్గం లో 9 రోజు సాయంత్రం సమయాన గణేష్ నవరాత్రుల సందర్భంగా గాజులరామరం డివిజన్ లోని వివిధ కాలనీలలో గణేష్ మండపంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**వికారాబాద్ సెప్టెంబర్ 13 నవభూమి జిల్లా ప్రతినిధి-** మండల పరిధిలోని చక్రం పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది భజన మండలి భక్తులకి డీజే డ్యాన్సులు కోలాటాల ఆటపాటలతో నిమజ్జనం నిర్వహించారు అనంతరం లడ్డు వేలం పాటలో డాక్టర్ విష్ణు 25 వేలకు మొదటి లడ్డు కొనుగోలు చేశారు రెండవ లడ్డు గ్రామానికి చెందిన జంగయ్య 20 వేలకు సొంతం చేసుకున్నాడు అదేవిధంగా మొత్తం మొత్తం 10 లడ్లు వేలం వేశారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు వినాయకుల వద్ద వేలం పాట సాగింది గ్రామంలో ఎలాంటి సంఘటన జరగకుండా బాల్ రెడ్డి అందరిని సమాధానపరిచి శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు

# గ్రణేష్ నిమజ్జనంలో పాల్గొన్న పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్ ముదిరాజ్ కార్తీక్

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 16( నవభూమి ప్రతినిధి )** ఓల్డ్ హఫీజ్పేట్ లోని హఫీజ్పేట చేరువు లో పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, సాయి, మని, శివాజీ, భను మరియు వారి మిత్ర బృందం శ్రీ గణేష్ నిమజ్జనంలో పాల్గొన్నారు గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. యువకులు చేసిన నృత్యాలు భక్తులను కనువిందు చేశాయి.












# విద్యావేత్త రాంకిషన్‌రావు కన్నుమూత



**నేరేడుచర్ల-నవభూమి ప్రతినిధి:** విద్యావేత్త,లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధినేత రాంకిషన్‌రావు(64) అనారోగ్యంతో కన్నుమూశారు. నేరేడుచర్లలో పాతికేళ్ల నుంచి లిటిల్ ఫ్లవర్ స్కూల్‌ను నిర్వహించి ఎంతో మందికి విద్యాదానం చేశారు. ఆయన శిష్యులు చాలా మంది ఉన్నత పదవుల్లో ఉన్నారు. ప్రస్తుతానికి హైదరాబాద్‌లోని వాసవీకాలనీలో ఉంటున్నారు. గాయత్రి స్కూల్స్ గ్రూపులో కొన్నాళ్లు పని చేశారు. గత కొద్దిరోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ విజయవంతమైనప్ప టికీ ఆయన వైద్యుని పర్యవేక్షణలోనే ఉన్నారు. ఇటీవల మళ్లీ అస్వస్థతకు గురై కన్నుమూశారు. బైరాముల్‌గూడాలోని గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స ఫలించక సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె రచన హైదరాబాద్‌లోనే ఉండగా, చిన్న కుమార్తె మేఘ అమెరికాలో ఉంటున్నారు. ఆమె వచ్చిన తర్వాతే అంత్యక్రియలు జరుగుతాయని రాంకిషన్‌రావు బావమరిది సీనియర్ జర్నలిస్టు తోటకూర పవన్‌కుమార్ తెలిపారు. 18వ తేదీ ఉదయం చైతన్యపురి స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయి. రాంకిషన్‌రావు మృతి పట్ల నవభూమి తెలుగు దినపత్రిక ఎడిటర్ అజీద్ సంతాపం తెలిపారు.

# ఉండ్రాలయ్య...దండాలయ్యా

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సాహంలో పాల్గొన్న -నగేష్

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**ముషీరాబాద్ నియోజకవర్గం లోని రామ్ నగర్ రామాలయం రోడ్ లో చైతన్య యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవములను నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గణపయ్య స్వామి నవరాత్రి ఉత్సవమూల మండపం వద్ద విఘ్నేశ్వర స్వామికి భక్తుల అందరు కలిసి స్వామివారిని మూర్తిని ప్రతిష్టించి ఏకదంతున్ని నామా జపంతో ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ధూపదీపనైవేద్యంలతో పూజించడం జరిగింది ఆధ్యాత్మికత వైపు చూపును బంధించేలా శ్రీ గణ నాథుని సంకీర్తలను పెద్దలను కాకుండా చిన్నారులను ఆకర్షించే విధంగా చేశారు అలాగే మన భారత దేశం మరియు సాంస్కృతిక సంప్రదాయాలను దరణలో కూడిన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది అనంతరం అన్నదాన కార్యక్రమం లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వికరించడం జరిగింది మండప పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు, అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది



